ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.30.05.2026 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బీఎస్ఎఫ్ జవాన్లతో పాటు ప్రజలు, పౌర పరిపాలన యంత్రాంగం, స్థానిక పోలీసులు సైన్యం సమిష్టిగా భద్రతకి సంబంధించిన బాధ్యతలను పంచుకునేలా కొత్త విధానం రూపొందిస్తున్నామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చెప్పారు.
2. మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ ఐదు రోజుల భారత పర్యటనలో మొదటి రోజున ఈ రోజు మహాబోధి ఆలయాన్ని సందర్శించారు.
3. కర్ణాటకలో కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకునేందుకు శాసనసభ పక్ష సమావేశం ఈ రోజు జరుగుతుంది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో గుజరాత్ టైటాన్స్ ఫైనల్లోకి ప్రవేశించింది.

------------------------------

**SHAH-BHUJ VISIT**

**కొత్తగా** ఆవిరభవిస్తున్న భద్రతా సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా సరిహద్దు భద్రతా దళానికి అదనపు బాధ్యతలను అప్పగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. గుజరాత్‌లోని భుజ్ పరిధిలో గల భారత్-పాకిస్తాన్ సరిహద్దు వెంబడి వ్యూహాత్మకంగా కీలకమైన రెండు కొత్త బోర్డర్ అవుట్ పోస్ట్‌లను ప్రారంభించిన అనంతరం, నిన్న అక్కడ బీఎస్ఎఫ్ జవాన్లతో ముచ్చటించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీఎస్ఎఫ్ స్థాపించిన 60వ సంవత్సరంలో, సరిహద్దు భద్రతకు సంబంధించిన బీఎస్ఎఫ్ భావనను పూర్తిగా మార్చాలని నిర్ణయం తీసుకున్నట్లు అమిత్ షా తెలిపారు. కేవలం సరిహద్దు భద్రత అనే సంప్రదాయ పద్ధతి స్థానంలో 'ప్రాంతీయ భద్రత'

టెరిటోరియల్ సెక్యూరిటీ అనే కొత్త విధానాన్ని ప్రవేశపెడుతూ, 'చతుర్భుజ భద్రతా గ్రిడ్' క్వాడ్రాంగులర్ సెక్యూరిటీ గ్రిడ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ చొరవ ద్వారా బీఎస్ఎఫ్ జవాన్లతో పాటు ప్రజలు, పౌర పరిపాలన విభాగం, స్థానిక పోలీసులు సైన్యం సంయుక్తంగా ప్రాథమిక బాధ్యతలను పంచుకుంటారని ఆయన తెలిపారు. స్మార్ట్ బోర్డర్ సెక్యూరిటీ ప్రాజెక్ట్ కింద సరిహద్దు వెంబడి భద్రతా గ్రిడ్‌లను బలోపేతం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని హోం మంత్రి చెప్పారు. ఈ ప్రయత్నం కోసం వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతున్నామని, డ్రోన్లు, రాడార్లు, వాచ్‌టవర్లు, అత్యాధునిక సాంకేతికత భద్రతా సిబ్బంది మోహరింపు ద్వారా అత్యంత పటిష్టమైన భద్రతా గ్రిడ్ ఏర్పడుతుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇది పూర్తయిన తర్వాత దేశ సరిహద్దులను ఉల్లంఘించేందుకు ఎవరూ సాహసించలేరని ఆయన స్పష్టం చేశారు. అన్ని విధాలుగా "చొరబాట్లకు ఆస్కారం లేని" భద్రతా గ్రిడ్‌ను స్థాపించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని అమిత్ షా పేర్కొన్నారు. మన సరిహద్దులను సురక్షితంగా ఉంచడం అక్రమ వలసలను నిర్మూలించడం దేశ జనాభా దామాషాను (డెమోగ్రఫీని) రక్షించడంలో చాలా కీలకమని ఆయన పునరుద్ఘాటించారు. ఆరు దశాబ్దాలుగా దేశానికి 'మొదటి రక్షణ శ్రేణి' గా నిరుపమానమైన సేవలు అందిస్తున్నందుకు సరిహద్దు భద్రతా దళాన్ని అమిత్ షా ప్రశంసించారు. పశ్చిమ బెంగాల్‌తో ఉన్న బంగ్లాదేశ్ సరిహద్దు గురించి మంత్రి ప్రస్తావిస్తూ.. ఆ రాష్ట్రంలో సరిహద్దు వెంబడి ఫెన్సింగ్ పూర్తి కాకపోవడమే దేశ భద్రతా గ్రిడ్‌లో ఉన్న అతి పెద్ద లోపాలలో ఒకటిగా ఉండేదన్నారు. అయితే, అక్కడ కొత్త రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడటంతో చాలా కాలంగా ఉన్న ఈ ప్రతిష్టంభన తొలగిపోయిందని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేవలం వారం రోజుల్లోనే సరిహద్దు ఫెన్సింగ్ కోసం భూమిని కేటాయించిందని ఆయన చెప్పారు.

**NSD**

---------------------------

**FUR REV KARNATAKA-LEGISLATIVE PARTY MEETING**

రాజీనామా చేసిన ముఖ్యమంత్రి సిద్దరామయ్య వారసుడిగా కొత్త నాయకుడిని ఎన్నుకునేందుకు కర్ణాటక కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పీ) ఈరోజు సాయంత్రం 4 గంటలకు బెంగళూరులో సమావేశం కానుంది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇప్పటికే ఆమోదించారు, అలాగే కొత్త నాయకుడిని ఎన్నుకునే వరకు ఆయన్ను ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగవలసిందిగా కోరారు. కాంగ్రెస్ శాసనసభా పక్ష నూతన నాయకుడిగా డి.కె. శివకుమార్ అధికారికంగా ఎన్నికయ్యే అవకాశం ఉందని మా ప్రతినిధి నివేదించారు. ఈ సీఎల్పీ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కాంగ్రెస్‌కు చెందిన 136 మంది ఎమ్మెల్యేలను కోరారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కర్ణాటక ఇన్‌ఛార్జ్ రణదీప్ సింగ్ సూర్జేవాలా ఈ సమావేశానికి పరిశీలకుడిగా వ్యవహరిస్తారు. సీఎల్పీ తన కొత్త నాయకుడిని ఎన్నుకున్న తర్వాత, ఆయన గవర్నర్‌ను కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి కోరడంతో పాటు, మంత్రిమండలి ప్రమాణ స్వీకార తేదీని ఖరారు చేయనున్నారు.

**NSD**

**---------------------------**

**FUR REV DAY MYANMAR PREZ-VISIT**

భారతదేశంలో తన ఐదు రోజుల పర్యటనలో భాగంగా మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ ఈరోజు బోధ్‌గయ చేరుకున్నారు. ఈ పర్యటనలో ఆయన ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మహాబోధి ఆలయం, చారిత్రాత్మక సుజాత ఆలయాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం బోధ్‌గయలోని పలు మయన్మార్ బౌద్ధ మఠాలను కూడా అధ్యక్షుడు సందర్శించనున్నారు. అంతకుముందు, గయ విమానాశ్రయానికి చేరుకున్న అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్‌కు బీహార్ వ్యవసాయ శాఖ మంత్రి విజయ్ కుమార్ సిన్హా ఘన స్వాగతం పలికారు. అధ్యక్షుడితో పాటు ఉన్నతాధికారులు, బౌద్ధ ప్రతినిధులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా ఇక్కడికి వచ్చింది. అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ పర్యటన భారత్-మయన్మార్ దేశాల మధ్య చారిత్రక, సాంస్కృతిక బౌద్ధ వారసత్వ సంబంధాలను

మరింత బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగుగా భావించబడుతోంది, అలాగే ఇది ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది.

**NSD**

**---------------------------**

**REV. ANIL CHAUHAN- SUPERANNUATION**

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ వద్ద ముత్రిదళాల గౌరవ వందనం (ట్రై-సర్వీసెస్ గార్డ్ ఆఫ్ ఆనర్) స్వీకరించిన అనంతరం సైనిక సేవలకు వీడ్కోలు పలికారు. దేశ అత్యున్నత సైనిక అధికారిగా ఆయన విశిష్ట పదవీకాల ముగింపునకు ఈ వేడుక ప్రతీకగా నిలిచింది. యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించిన అనంతరం, జనరల్ చౌహాన్ మాట్లాడుతూ.. ముత్రిదళాల గౌరవ వందనంతో పదవీ విరమణ చేయడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. నాలుగు దశాబ్దాలకు పైగా దేశ సేవ చేసిన తర్వాత పౌర జీవితంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, జనరల్ చౌహాన్ తన పదవీకాలాన్ని ఎంతో సంతృప్తికరంగా  అద్భుతంగా అభివర్ణించారు.

**BYTE - ANILCHAUHAN**

1981లో భారత సైన్యంలో చేరిన జనరల్ చౌహాన్, 40 ఏళ్లకు పైగా దేశానికి సేవలందించారు తన విశిష్ట సైనిక జీవితంలో పలు కీలకమైన కమాండ్, స్టాఫ్ బాధ్యతలను నిర్వహించారు. ఆయన పరమ విశిష్ట సేవా మెడల్, ఉత్తమ యుద్ధ సేవా మెడల్, అతి విశిష్ట సేవా మెడల్, సేనా మెడల్  విశిష్ట సేవా మెడల్స్ అందుకున్నారు. జనరల్ చౌహాన్ తర్వాత లెఫ్టినెంట్ జనరల్ ఎన్ ఎస్ రాజా సుబ్రమణి ఈ బాధ్యతలను స్వీకరిస్తారు.

**NSD**

**---------------------------**

**PREZ-GOA STATEHOOD DAY**

గోవా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో రాష్ట్రపతి మాట్లాడుతూ, గోవా కేవలం తన సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఆత్మీయ ఆతిథ్యానికే కాకుండా.. విద్య, సాంకేతికత, స్టార్టప్‌లు సుస్థిర అభివృద్ధి రంగాలలో సాధించిన విశేష పురోగతికి కూడా ఎంతో ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ సమగ్ర వృద్ధి పట్ల ఉన్న నిబద్ధతతో, 'వికసిత్ భారత్' వైపు సాగే ప్రయాణంలో గోవా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. గోవా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా గోవా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో మోదీ గారు మాట్లాడుతూ, గోవా తన సజీవ సంస్కృతికి, గొప్ప వారసత్వానికి, ప్రకృతి అందాలకు దయా హృదయులైన ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని అన్నారు. రాష్ట్ర ప్రగతి గుర్తింపు కోసం అవిశ్రాంతంగా శ్రమించిన వారందరినీ గుర్తుచేసుకోవడానికి ఈ సందర్భం ఒక గొప్ప అవకాశమని ప్రధానమంత్రి చెప్పారు.

**NSD**

**---------------------------**

**REV NFHS-MATERNAL HEALTH**

భారతదేశంలో మాతా శిశు ఆరోగ్యం, పోషకాహారం ఆర్థిక రక్షణ రంగాలలో సాధించిన వేగవంతమైన పురోగతిని ప్రతిబింబించే డేటాతో కూడిన 'జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 6'ను కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఈ NFHS-6 సర్వేను ఆరోగ్య మంత్రిత్వ శాఖ 2023-24 కాలంలో నిర్వహించింది. ఇది దేశవ్యాప్తంగా 715 జిల్లాల్లోని 6.79 లక్షల గృహాలను కవర్ చేసింది. నిన్న విడుదలైన ఈ సర్వే ప్రకారం.. భారతదేశంలో ఆసుపత్రి ప్రసవాలు 2019-2021లో 88.6 శాతంగా ఉండగా, అది 2023-24 నాటికి 90.6 శాతానికి పెరిగాయి.

**NSD**

**---------------------------**

**IPL CRICKET**

క్రికెట్‌లో, న్యూ చండీగఢ్‌లో జరిగిన క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ 2026 ఫైనల్లోకి దూసుకెళ్లింది. 215 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, 2022 ఛాంపియన్ అయిన గుజరాత్ కేవలం 18.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 53 బంతుల్లోనే 104 పరుగులు చేశారు. అంతకుముందు, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 96 పరుగులు చేశాడు. ఫైనల్ మ్యాచ్ రేపు రాత్రి 7:30 గంటలకు అహ్మదాబాద్‌లో ప్రారంభం కానుంది.

**NSD**

**--------------------------**

**SWATI MP-I 30.05.2026**

**PREZ-GOA STATEHOOD DAY**

President Droupadi Murmu has extended greetings to the people of Goa on its Statehood Day today. In a social media post, the President said that Goa is renowned not only for its rich cultural heritage and warm hospitality, but also for its remarkable progress in education, technology, startups and sustainable development. The President noted that with its commitment to innovation, environmental conservation and inclusive growth, Goa will play a significant role in the journey towards Viksit Bharat.

**SHIVANG/ 0809 HRS**

**SWATI MP-I 30.05.2026**

**PM-GOA STATEHOOD DAY**

Prime Minister Narendra Modi has extended his greetings to the people of Goa on its Statehood Day. In a social media post, Mr Modi said, Goa is widely known for its vibrant culture, rich heritage, natural beauty and warm-hearted people. The Prime Minister said that this occasion is also

an opportunity to remember all those who worked tirelessly for the state's progress and identity. He expressed confidence that Goa will continue to prosper and play an important role in the vision of Viksit Bharat.

**SHIVANG/ 0813 HRS**

**TAPAN DP-I 30.05.2026**

**REV. ANIL CHAUHAN- SUPERANNUATION**

Chief of Defence Staff General Anil Chauhan today bid farewell to military service after receiving a ceremonial Tri-Services Guard of Honour at the National War Memorial in New Delhi. The ceremony marked the culmination of his distinguished tenure as the country's top military officer. After laying wreath at the War Memorial, General Chauhan said it was a matter of great honour for him to superannuate with a Tri-Services Guard of Honour. Marking his transition to civilian life after over four decades of service, General Chauhan described his tenure satisfying and excellent.

**BYTE - ANILCHAUHAN**

Commissioned into the Indian Army in 1981, General Chauhan served the nation for over 40 years and held several key command and staff appointments during his illustrious military career. He has been awarded the Param Vishisht Seva Medal, Uttam Yudh Seva Medal, Ati Vishisht Seva Medal, Sena Medal and Vishisht Seva Medal. **Lieutenant General N S Raja Subramani will succeed General Chauhan.**

**VISHNU/1119 HRS**

**TAPAN::LAXMI DP-I**
**30.05.2026**

**FUR REV KARNATAKA-LEGISLATIVE PARTY MEETING**

The Karnataka Congress Legislature Party is scheduled to meet in Bangalore at 4 pm today to elect its new leader to succeed the outgoing Chief Minister, Mr Siddaramaiah. Governor **Thaawarchand** Gehlot has already accepted the resignation of Mr Siddaramaiah, asking him to act as a caretaker until a new incumbent is chosen. Our correspondent reports that Mr D.K. Shivakumar is likely to be formally elected as the new leader of the Congress Legislature Party.

The 136 Congress MLAs have been asked to attend the CLP meeting. AICC General Secretary and Karnataka in-charge Randeep Singh Surjewala will be the observer. Once the CLP chooses its new leader, he will meet the Governor to seek permission to form the new government and finalise the date for the swearing-in of the Council of Ministers.

**<>Sudhindra/CB/1156 hrs**

**TAPAN::LAXMI DP-I**
**30.05.2026**
**FUR REV DAY MYANMAR PREZ-VISIT**

Myanmar President U Min Aung Hlaing arrived in Bodh Gaya today as part of his five-day visit to India. During the visit, **he offered prayers at the world-renowned Mahabodhi Temple and the historic Sujata Temple**. The President is also scheduled to visit various Myanmar Buddhist monasteries in Bodh Gaya.

Earlier, Bihar Agriculture Minister Vijay Kumar Sinha accorded a warm welcome to President U Min Aung Hlaing at Gaya Airport. He was accompanied by a high-level delegation comprising senior officials and Buddhist representatives.

President U Min Aung Hlaing's visit is being viewed as a significant step towards further strengthening the historical, cultural and Buddhist heritage ties between India and Myanmar, while also providing fresh impetus to bilateral cooperation between the two countries.

**<>Ajay Kumar/Patna/MAIL/1125**

**TAPAN DP-I 30.05.2026**

**REV NFHS-MATERNAL HEALTH**

The Ministry of Health and Family Welfare (MoHFW) has released the National Family Health Survey (NFHS) -6 with the data reflecting India's accelerated progress in maternal and child health, nutrition, and financial protection. **The NFHS-6 was conducted during 2023-24 by MoHFW, covering 6.79 lakh households across 715 districts.** According to the survey released yesterday, **highlighted that institutional deliveries in India increased from 88.6 per cent in 2019-2021 to**

**90.6 per cent in 2023-24**. It showed 95.9 percent of pregnant women received antenatal care, while mothers receiving antenatal care in the first trimester increased from 70 percent to 76.2 percent. The survey said, India's Total Fertility Rate (TFR) remains at two and vaccines received by children aged from 12 to 23 months remains consistently high above 96 percent. The Health Ministry said that these improvements underscore the continued impact of national family planning programmes, including Mission Parivar Vikas.

The survey also records continued advancement in women's digital inclusion and financial empowerment. It said that Women who had ever used the internet nearly doubled from 33.3 percent to 64.3 percent. The survey said that Ayushman Bharat-PMJAY and expanded health protection initiatives strengthen financial security in healthcare. The Ministry said that the findings reaffirm India's steady progress towards achieving the Sustainable Development Goals.

**AKSHIT/SHIVANG/ 1029 HRS**

**SHAH-BHUJ VISIT:** Union Home Minister Amit Shah has said, the government is considering assigning additional areas of responsibility to the Border Security Force (BSF) to make it more effective in dealing with emerging security challenges. Mr Shah made the remarks while interacting with BSF personnel at Bhuj in Gujarat yesterday, after inaugurating two strategically crucial new border outposts on the India-Pakistan border. Mr Shah said, in the 60th year of the BSF's establishment, a decision has been taken to completely transform the BSF's concept of border security. He announced the establishment of a quadrangular security grid, introducing a new concept of 'territorial security' to replace the traditional approach of mere border security. He added that this initiative would entail a primary responsibility shared among the public, the civil administration, the local police, and the military, alongside the BSF personnel. The Home Minister said, under the Smart Border Security Project, efforts are underway to fortify the security grids along the borders. He said, the endeavor involves an investment running into thousands of crores of rupees, and expressed confidence that the deployment of drones, radars, watchtowers, state-of-the-art technology, and security personnel will result in the creation of a robust security grid. He asserted that once established, no one will dare to breach country's borders. Mr Shah said, the government has formulated an

action plan aimed at establishing a "leak proof" security grid in every respect, highlighting that previously sensitive zones like Sir Creek and Harami Nala have now been fortified with watchtowers and proper connecting roads. He assured that the entire region will become completely secure from any external threat within the next two years. Mr Shah said securing our borders and eradicating illegal immigration is vital to protecting the nation's demography. Mr. Shah lauded the Border Security Force for flawlessly serving as the nation's 'First Line of Defence' for six decades. Referring to the Bangladesh border with West Bengal, the Minister said, one of the most significant gaps in the country's security grid was the incomplete fencing along the border in the state. However, he noted that the long-standing deadlock has ended with the formation of the new state government. He said the West Bengal government provided land for border fencing within a week. The Minister expressed confidence that the completion of the fencing would help curb infiltration. He added that the installation of technological fencing is also being expedited in forested areas and along riverine stretches to prevent infiltration through these routes.

**IPL CRICKET:** In Cricket, Gujarat Titans have stormed into the final of the IPL 2026 with a commanding seven-wicket victory over Rajasthan Royals in Qualifier Two at New Chandigarh. Chasing a formidable target of 215 runs, the 2022 champions produced a batting masterclass, reaching 219 for three in just 18.4 overs. Skipper Shubman Gill led from the front with a scintillating 104 off 53 balls while Sai Sudharsan scored 58 runs. Shubman Gill was adjudged Player of the Match. Earlier, opting to bat first, Rajasthan Royals posted an imposing 214 for six in stipulated 20 overs. Young opener Vaibhav Sooryavanshi starred with a brilliant 96. The Summit Clash will be played in Ahmedabad tomorrow with the match scheduled to begin at 7:30 PM.